# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి: 19 సంచిక : 63 బుధవారం 05, నవంబర్ 2025 పేజీలు: 08 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com


## విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

పెన్షనర్లను ఇబ్బంది పెడుతోన్న ప్రభుత్వం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


02

## నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారు



అనేక వాగ్దానాలు, జాబ్ క్యాలెండర్ అని చెప్పి అధికారంలోకి వచ్చారు

అధికారంలోకి వచ్చాక ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదు

గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు, నియామకాలనే చేపడుతున్నారు : కవిత

హైదరాబాద్, ప్రజాస్వరం :

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదిలాబాద్‌లో మంగళవారం జరిగిన ...మిగతా 2లో



## రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ సెంటర్లు, విస్తరణపై చర్చ

పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ

అమెజాన్ వెబ్ సర్వీసెస్, జర్మనీ కాన్సుల్ టీమ్ తో సీఎం భేటీ

హైదరాబాద్, ప్రజాస్వరం :

అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ ఆన్ గోయింగ్ సెంటర్లు, వాటి విస్తరణపై చర్చించింది. ఈ సమావేశానికి ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్, ఇన్‌ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ...మిగతా 2లో

### చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా..?

జూబ్లీహిల్స్‌లో 30 వేల మెజార్టీతో గెలవబోతున్నాం

బీఆర్ఎస్ వాళ్లు ఏమని ఓట్లు అడుగుతున్నారు..?

పీజేఆర్ చనిపోతే ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా ఆనాడు మద్దతు ఇచ్చాడు

కానీ, కేసీఆర్ మాత్రం అభ్యర్థిని నిలబెట్టి ఏకగ్రీవం కాకుండా అడ్డుకున్నారు-సీఎం రేవంత్ రెడ్డి

## ఈవీఎంలు గట్టిగా నొక్కండి... ఆ మోత ఇటలీ దాకా వినపడాలి

లాలూ-రబ్రీ దేవిల పాలన 'జంగిల్ రాజ్' అంటూ అమిత్ షా తీవ్ర విమర్శ

కొడుకులను ప్రధాని, సీఎం చేయాలని సోనియా, లాలూ చూస్తున్నారని ఎద్దేవా

ఎన్డీఏ అధికారంలోకి వస్తే మూతపడిన చక్కెర మిల్లులు తెరిపిస్తామని హామీ

జీవికా దీదీలకు అదనంగా రూ. 2 లక్షలు అందిస్తామని భరోసా

బీహార్‌లో శాంతిభద్రతలను ఎన్డీఏనే కాపాడిందని వ్యాఖ్య



బీహార్, ప్రజాస్వరం :

బీహార్‌లో మళ్లీ 'జంగిల్ రాజ్' (అరాచక పాలన)ను ప్రజలు కోరుకోవడం లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవిల పాలనలో రాష్ట్రం అరాచకంగా మారిందని, ఆ చీకటి రోజులను ఎవరూ మర్చిపోలేరని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం పశ్చిమ చంపారన్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ...మిగతా 2లో

## నైపుణ్యాల మార్పిడితో ఉమ్మడి పురోగతికి అడుగులేద్దాం...

ఐటీ, ఫార్మా, క్రీడల్లో సహకారానికి 'తెలంగాణ' సంసిద్ధం

స్టార్టప్స్ కు మార్గ నిర్దేశం... జీనోమ్ వ్యాలీని సందర్శించండి

క్యూబా రాయబారితో భేటీలో మంత్రి శ్రీధర్ బాబు పిలుపు



హైదరాబాద్, ప్రజాస్వరం :

ద్వైపాక్షిక సహకారం ద్వారా నైపుణ్యాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకొని ఉమ్మడి పురోగతి వైపు కలిసి అడుగేద్దామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. 'తెలంగాణ - క్యూబా' మధ్య సత్సంబంధాలను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా, ఫస్ట్ సెక్రటరీ మిక్కీ డియాజ్ పెరెజ్ తో ఆయన మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ...మిగతా 2లో

## ఫాం హౌస్ నుండే వస్తలేడు.. అధికారంలోకి ఎలా వస్తాడు

జూబ్లీహిల్స్ లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుంది

రెండేళ్లలో కేసీఆర్ వస్తారు అనే కేటీఆర్ మాటలు అర్థరహితం

ఫాం హౌస్ నుండే వస్తలేడు..అధికారంలోకి ఎలా వస్తాడు

బీఆర్ఎస్ వాళ్ల కమీషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు : మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్, ప్రజాస్వరం :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రహమత్ నగర్ డివిజన్, PJR టెంపుల్ వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేదల మేలు కోరే కాంగ్రెస్ హస్తం గుర్తుపై ఓటు వేసి అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని జూబ్లిహిల్స్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ...మిగతా 2లో

## అజాహరుద్దీన్‌కు రెండు శాఖలు

తెలంగాణ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజారుద్దీన్

ఆయనకు శాఖలను కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి

మైనార్టీ సంక్షేమ శాఖ బాధ్యతల అప్పగింత


అదేవిధంగా పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ కేటాయింపు



హైదరాబాద్, ప్రజాస్వరం :

తెలంగాణ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజారుద్దీన్‌కి శాఖలు కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వం. మైనార్టీ సంక్షేమంతో పాటు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ ను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహమ్మద్ అజహరుద్దీన్ ...మిగతా 2లో

## జూబ్లీహిల్స్ బై పోల్‌కు రంగం సిద్ధం



02

నియోజకవర్గంలో ముగిసిన ఈవీఎంల కమిషన్

మొత్తం 826 కంట్రోల్ యూనిట్ల ఏర్పాటు

ఎలక్షన్ కోసం 1494 బ్యాలెట్ యూనిట్లు

వినియోగించనున్న వీవీ ప్యాట్‌లు 837

## జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొననున్న పవన్..?

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కీలక పరిణామం

బీజేపీకి మద్దతుగా జనసేన

ప్రచారంలో పవన్ కల్యాణ్ పాల్గొనే అవకాశం


02

# నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారు

**మొదటిపేజీ తరువాయి**

"జనం బాట" కార్యక్రమంలో భాగంగా జిల్లా సెంట్రల్ లైబ్రరీని సందర్శించి నిరుద్యోగులతో మాట్లాడిన ఆమె, ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత మీడియాతో మాట్లాడుతూ, "నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారు. ఎన్నో వాగ్దానాలు, జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీలతో అధికారంలోకి వచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు" అని విమర్శించారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు, నియామకాలను మాత్రమే కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు. "డీఎస్సీ, ఫార్మసీ, గ్రూప్స్ కోసం విద్యార్థులు కష్టపడుతున్నారు. కానీ ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియని అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు. మొన్నటి గ్రూప్ 1 పరీక్షల్లో అనేక తప్పులు జరిగాయని, తెలుగు, ఉర్దూ మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కవిత ఆరోపించారు. "ఇలా కాకుండా క్వాలిటీ ఎగ్జామ్స్ నిర్వహించండి. ప్రతిపక్షాల సహకారం కూడా ఉంటుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించాలి" అని సూచించారు.

"ఇక్కడ లైబ్రరీలో కనీస వసతులు లేవు. మండలాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరం. గతంలో నిజామాబాద్ లైబ్రరీలో జాగృతి తరఫున విద్యార్థులకు లంచ్ ఏర్పాటు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా లైబ్రరీల్లో మిడ్ డే మీల్స్ అమలు చేయాలి" అని సూచించారు. లైబ్రరీలో కరెంట్ పోతే గంటల తరబడి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కనీసం జనరేటర్ ఏర్పాటుతో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.


# రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

**మొదటిపేజీ తరువాయి**

మాట్లాడుతూ, పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

**ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ**

జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ బృందం కూడా ముఖ్యమంత్రితో సమావేశమైంది. హైదరాబాద్‌లో జీసీసీని ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి తెలిపింది. డ్యూయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. దీని ద్వారా రానున్న రెండేళ్లలో సుమారు వెయ్యి మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించింది. పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడానికి జర్మనీ సహకారం అవసరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులకు జర్మన్ భాష బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ, జర్మనీ భాగస్వామ్యం మరింత బలపడాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్స్ రంగాల్లో జర్మనీ కంపెనీలను పెట్టుబడులు పెట్టమని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.



# అజాహరుద్దీన్‌కు రెండు శాఖలు

**మొదటిపేజీ తరువాయి**



గత నెల 31న రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు.మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు.కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది.

# చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా?

- **జూబ్లీహిల్స్‌లో 30 వేల మెజార్టీతో గెలవబోతున్నాం**
- **బీఆర్ఎస్ వాళ్లు ఏమని ఓట్లు అడుగుతున్నారు..?**
- **పీజేఆర్ చనిపోతే ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా ఆనాడు మద్దతు ఇచ్చాడు**
- **కానీ, కేసీఆర్ మాత్రం అభ్యర్థిని నిలబెట్టి ఏకగ్రీవం కాకుండా అడ్డుకున్నారు-సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ప్రజా స్వరం :**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డి రహమత్ నగర్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశిస్తూ ప్రసంగం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 30 వేల మెజార్టీ తో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని ధీమా వ్యక్తం చేశారు. BRS ఉప ఎన్నికలు వచ్చాయి.. మా MLA చనిపోయారు... ఆయన సతీమణికి ఓటేయండి అని అడుగుతున్నారని, పట్నం వచ్చిన పేదలకు ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి పీజేఆర్ అన్నారు. పీజేఆర్ ఆడబిడ్డల కోసం కృష్ణ జలాలు హైదరాబాద్ తీసుకువచ్చారని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది పీజేఆర్ అని రేవంత్ రెడ్డి. అలాంటి పీజేఆర్ చనిపోతే.. ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా పీజేఆర్ కుటుంబానికి మద్దతు ఇచ్చారని, కానీ కేసీఆర్ మాత్రం.. సెంటిమెంట్ లేదు.. ఏకగ్రీవం ఇచ్చేది లేదని పీజేఆర్ కుటుంబం మీద పోటీకి పెట్టారన్నారు. పీజేఆర్ కుటుంబంనీ కేసీఆర్ తన ఇంటి ముందు మూడు గంటలు కూర్చోపెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు.

అంతేకాకుండా.. 'పాలేరులో రాంరెడ్డి వెంకట్ రెడ్డి చనిపోతే.. నారాయణపేట లో కృష్ణారెడ్డి చనిపోతే పోటీ పెట్టింది కేసీఆర్ కాదా.. ఆనాడు చేసిన తప్పులకు బీఆర్స్ నేతలు క్షమాపణ చెప్పాలి. ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డానే.. నీ సొంత చెల్లెలి కి వాటా ఇవ్వాల్సి వస్తుంది అని. చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా..? సొంత చెల్లెల్ని బయటకు గెంటేసి నీచుడు కేటీఆర్.. మీ సొంత అన్న ఇట్లనే అవమానిస్తే.. ఊరుకుంటారా..? వేలకోట్లు కొల్లగొట్టుకున్న వ్యక్తి కేటీఆర్.. పావలా వంతు అయినా.. చెల్లికి ఇవ్వచ్చు కదా.. మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నాడు.. ఐదేళ్లు మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించిన ది నువ్వు కాదా..? ఇందిరాగాంధీ దేశాన్ని... కాంగ్రెస్ పార్టీ నీ నడపలేదా..? సోనియా గాంధీ.. ప్రియాంక గాంధీ కాంగ్రెస్ నీ నడపడం లేదా..? పదేళ్లలో ఈ పనికి మాలిన వాడు రేషన్ కార్డు ఇచ్చాడా..? ఫార్మ్ హౌస్ లో మీరు ఏమైనా వాటా అడిగారా..? రేషన్ కార్డు ఒక్కటే కదా మీరు అడిగింది.. ' అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు.

## నైపుణ్య మార్పిడితో ఉమ్మడి పురోగతికి అడుగులేద్దాం

**మొదటిపేజీ తరువాయి**

ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బయో టెక్నాలజీ, ఫార్మా, హెల్త్ కేర్, ఐటీ, ఏఐ, ఇన్నోవేషన్, అగ్రికల్చర్, సస్టైనబుల్ ఫార్మింగ్, స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్, కల్చర్ తదితర అంశాల్లో ద్వైపాక్షిక సహకారం, నైపుణ్య మార్పిడికి గల అవకాశాలపై చర్చించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేస్తున్న కృషిని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. టీహబ్, టీవర్క్స్, వీహబ్ ద్వారా క్యూబా స్టార్టప్స్ కు మార్గనిర్దేశం చేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. ఏఐ ఆధారిత డయాగ్నోస్టిక్స్, ఫార్మా రీసెర్చ్, పబ్లిక్ హెల్త్ డేటా తదితర అంశాల్లో సహకారం అందిస్తామన్నారు. ప్రపంచంలోని టాప్ 7 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలిచిన 'జీనోమ్ వ్యాలీ'ని సందర్శించాలని క్యూబా ప్రతినిధులను ఆహ్వానించారు. బాక్సింగ్, అథ్లెటిక్స్ లో క్యూబా నైపుణ్యాన్ని తెలంగాణకు అందించాలని కోరారు. నూతన ఆవిష్కరణలు, ఇన్నోవేషన్ డ్రివెన్ ప్రోగ్రెసివ్ విధానాలను అవలంభిస్తున్న తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఇన్వెస్ట్ మెంట్ అండ్ ప్రమోషన్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

- **పెన్షనర్లను ఇబ్బంది పెడుతోన్న ప్రభుత్వం**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ప్రజాస్వరం, హైదరాబాద్ :**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ₹10,000 కోట్లకు పైగా ఉద్దేశపూర్వకంగా నిలిపివేసి, లక్షలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను కాంగ్రెస్ ప్రభుత్వం దూరం చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమాజిగూడలో మంగళవారం నిర్వహించిన భారీ రోడ్‌షోలో కేటీఆర్ మాట్లాడారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకంపై ఆధారపడిన వేలాది కుటుంబాల ఆశయాలను నాశనం చేసి, తెలంగాణ విద్యావంతులైన యువతను బలహీనపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ధ్వజమెత్తారు. ప్రైవేట్ కళాశాలలు, విద్యా సంస్థలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆరోపించారు. ది కేవలం నిర్లక్ష్యం కాదు, అణగారిన వర్గాల ఆశలను అణిచివేసేందుకు పన్నిన పన్నాగం అన్నారు. రైతులు, మహిళలు, ఉద్యోగులు, యువత.. ప్రతి వర్గాన్ని మోసం చేశారు. పెన్షనర్లను సైతం ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు, రంజాన్, క్రిస్మస్ కానుకలు వంటి అన్ని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఇదేనా వాళ్ళు చెప్పే సంక్షేమంఅని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం "హైడ్రా ఇనిషియేటివ్" పేరుతో పేదవారి ఇళ్లను కూల్చివేస్తూ, ధనవంతులు, పలుకుబడి ఉన్న వారిని మాత్రం వదిలిపెడుతోందన్నారు. ఇది సాధారణ ఎన్నిక కాదు, కారు కు, బుల్డోజర్ కు మధ్య జరుగుతున్న పోరాటం అన్నారు. బుల్డోజర్ ప్రభుత్వాన్ని ఆపడానికి ప్రజలు కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నిక పదేళ్ల అభివృద్ధికి, రెండేళ్ల గందరగోళానికి మధ్య జరుగుతున్న పోరాటం అన్నారు. తెలంగాణ భవిష్యత్తును రక్షించాలని విజ్ఞప్తి చేశారు.

## ఫాం హౌస్ నుండే వస్తలేడు.. అధికారంలోకి ఎలా వస్తాడు

**మొదటిపేజీ తరువాయి**



వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. "కాళేశ్వరం ప్రాజెక్టును కమిషన్ల కోసం పూర్తి చేశారు, కానీ రాష్ట్రంలో మరో పెద్ద ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు" అని గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను విమర్శించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఈ మూడు సంవత్సరాలు కాదు, రాబోయే ఐదేళ్లు కూడా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. "పేరుకే జూబ్లీహిల్స్ కానీ ఇక్కడ ఎక్కువగా పేద ప్రజలే నివసిస్తున్నారు. వారందరికీ అభివృద్ధి ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది" అని చెప్పారు. అలాగే బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను వ్యంగ్యంగా ఎత్తిచూపుతూ, "కేటీఆర్ చెబుతున్నట్టు రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం మారుతుందట, కానీ కెసీఆర్ ఇప్పుడు ఫార్మ్‌హౌస్ లోకి వెళ్లి బయటకు రారు" అని వ్యాఖ్యానించారు. ప్రజలు,బుద్ధిజీవులు,మేధావులు ఆలోచన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు బాలు నాయక్,వేముల వీరేశం,పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొననున్న పవన్..?

- **జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కీలక పరిణామం**
- **బీజేపీకి మద్దతుగా జనసేన**
- **ప్రచారంలో పవన్ కల్యాణ్ పాల్గొనే అవకాశం**

**ప్రజాజ్వరం, హైదరాబాద్ :**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి జనసేన పార్టీ అధికారికంగా మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా జనసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి లతో హైదరాబాద్‌లోని సాగర్ సొసైటీలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహా ఇరు పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ భేటీలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని విజయవంతం చేయడానికి జనసేన పార్టీ పూర్తిస్థాయి సహకారం అందించనున్నట్లు శంకర్ గౌడ్ తెలిపారు. రేపు రెండు పార్టీల నాయకులు సంయుక్తంగా ప్రెస్ మీట్ నిర్వహించి, తమ సంయుక్త ప్రచార కార్యాచరణ వివరాలను వెల్లడించనున్నారు. ఈ నిర్ణయం జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# జూబ్లీహిల్స్ బై పోల్‌కు రంగం సిద్ధం

**ప్రజాస్వరం, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించి ఈ నెల 11న నిర్వహించనున్న పోలింగ్ ప్రక్రియకు జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం మెటీరియల్ సిద్ధం చేసింది. నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లు 4,01365 తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 139 లొకేషన్లలోని దాదాపు 407 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. వీటిలో సగటున ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో సుమారు 986 మంది ఓటర్లు ఉండగా, తొమ్మిది పోలింగ్ స్టేషన్లలో 1,233 మంది ఓటర్లుండగా, 263 పోలింగ్ స్టేషన్లలో 540 ఓటర్లు ఉండగా, 1200 మంది కన్నా ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లు మరో 11 ఉన్నాయి. ఈ ఉప ఎన్నిక బరిలో మొత్తం 58 అభ్యర్థులుండగా, వీరితో పాటు నోటా బటన్‌తో మొత్తం 59 మంది బరిలో ఉన్నట్లు అధికారులు బ్యాలెట్‌ను సిద్ధం చేశారు. ఈ బ్యాలెట్‌ను ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లలో కమిషనింగ్ చేసే ప్రక్రియను కూడా రెండురోజుల క్రితమే పూర్తి చేశారు. ఒక్కో ఈవీఎంలో కేవలం 16 మంది అభ్యర్థుల వివరాలతో బ్యాలెట్‌కు అవకాశం ఉండటంతో ఒక్కో పోలింగ్ బూత్‌లో సుమారు నాలుగు బ్యాలెట్ యూనిట్లను వినియోగించేలా ఎలక్షన్ వింగ్ అధికారులు మెటీరియల్‌ను సిద్ధం చేశారు. ఈ ఎన్నికకు సంబంధించి రిజర్వులో ఉండాల్సిన మెటీరియల్‌తో పాటు మొత్తం 1494 బ్యాలెట్ యూనిట్లు, 826 కంట్రోల్ యూనిట్లు, మరో 837 వీవీ ప్యాట్‌లను వినియోగించేందుకు వీలుగా మెటీరియల్‌ను రెడీ చేశారు.

**తొలి రోజే 97 మంది హోమ్ ఓటింగ్**

80 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లకు ఎన్నికల సంఘం కల్పించిన హోమ్ ఓటింగ్ మంగళవారం ప్రారంభమైంది. తొలి రోజే 97 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం వెల్లడించింది. హోమ్ ఓటింగ్ కోసం మొత్తం 103మంది దరఖాస్తులు చేసుకోగా, మరో ఆరుగురు హోమ్ ఓటింగ్‌లో పాల్గొనాల్సి ఉంది. మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గడువున్న హోమ్ ఓటింగ్ గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే హోమ్ ఓటింగ్‌కు అవకాశముంది. దరఖాస్తు చేసుకున్న ఓటర్ల ఇంటింటికెళ్లి అధికారులు వారికి ఇంట్లో స్పెషల్ ఓటింగ్ కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగించేలా ఏర్పాటు చేశారు. మంగళవారం హోమ్ ఓటింగ్‌ను వినియోగించనున్న 97 మందిలో 84 మంది వృద్ధులు కాగా, మిగిలిన వారు దివ్యాంగులు ఉన్నట్లు తెలిసింది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్లలో 80 ఏళ్లు దాటిన ఓటర్లు అభ్యర్థిస్తే హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించారు.

**మొత్తం 2474 మంది పోలింగ్ ఆఫీసర్లు**

బై ఎలక్షన్ ప్రక్రియలో కీలకమైన విధులు నిర్వర్తించే మూడు క్యాటగిరీల్లో మొత్తం 2474 మంది అధికారులు విధులు నిర్వర్తించనున్నారు. 600 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, మరో 600 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు కాగా, అదర్ పోలింగ్ ఆఫీసర్లుగా 1200 మందిని రిజర్వుతో కలిపి నియమించారు. వీరితో పాటు మరో 19 మంది అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించగా, నియోజకవర్గాన్ని 38 సెక్టార్లుగా విభజించి ఇతర ఎన్నికల విధుల నిర్వహణ కోసం మరో 55 మంది ఆఫీసర్లను సెక్టార్ ఆఫీసర్లుగా నియమించారు.

# ఈవీఎంలు గట్టిగా నొక్కండి... ఆ మోత ఇటలీ దాకా వినపడాలి

**మొదటిపేజీ తరువాయి**

ఆయన ప్రసంగించారు. "నవంబర్ 6, 11 తేదీల్లో ఈవీఎం బటన్‌ను ఎంత గట్టిగా నొక్కాలంటే, ఆ మోత ఇటలీలో ప్రతిధ్వనించాలి" అంటూ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. 1990లు, 2000ల ప్రారంభంలో రాష్ట్రంలో నేరాలు, అరాచకాలు పెరిగిపోయాయని గుర్తుచేసిన అమిత్ షా, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే శాంతిభద్రతలు అదుపులోకి వచ్చాయని తెలిపారు. లాలూరబ్రీ హయాంలోనే రాష్ట్రంలోని అనేక చక్కెర మిల్లులు మూతపడ్డాయని ఆరోపించారు. మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తే, మూతపడిన అన్ని మిల్లులను తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. సోనియా గాంధీ, లాలూ ప్రసాద్ యాదవ్‌లను లక్ష్యంగా చేసుకుని అమిత్ షా విమర్శలు గుప్పించారు. "ఒక నాయకురాలు తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలని చూస్తుంటే, మరో నాయకుడు తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని ఆరాటపడుతున్నారు. కానీ ఢిల్లీలో గానీ, పాట్నాలో గానీ కుర్చీలు ఖాళీగా లేవని వారు గుర్తుంచుకోవాలి" అని ఆయన ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ, 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రత విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటోందని, ఆర్టికల్ 370 రద్దు కూడా అందులో భాగమేనని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు కొందరు నేర చరితులను వెనకేసుకొస్తున్నాయని, అలాంటి శక్తులను ఓటర్లు తిరస్కరించాలని కోరారు. 'జీవికా దీదీ'ల (మహిళా స్వయం సహాయక బృందాలు) విషయంలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారు ప్రభుత్వానికి ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా, ప్రతి జీవికా దీదీకి అదనంగా రూ. 2 లక్షలు అందిస్తామని ప్రకటించారు.

సిక్తా అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్డీఏ అభ్యర్థి సమృద్ధ్ వర్మకు మద్దతుగా అమిత్ షా ఈ ప్రచారం నిర్వహించారు. మంగళవారం సాయంత్రంతో తొలి దశ ఎన్నికల ప్రచారం ముగియనుండగా, నవంబర్ 6న పోలింగ్ జరగనుంది.

# సునీతమ్మ గెలుపుతోనే మాగంటి గోపీనాథ్ కి నిజమైన నివాళులు మాజీ ఎంపీ నామ



- **జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం,నవంబర్ 4 (ప్రజాస్వరం):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో వెంగళరావు డివిజన్ ఎన్నికల ఇన్చార్జి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో కలిసి బి ఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. అందరికీ ఆత్మీయుడిగా మెలుగుతూ సేవలందించిన స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మ విజయాన్ని ఆకాంక్షిస్తూ వెంగళరావు డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. "సునీతమ్మ గెలుపుతోనే మాగంటి గోపీనాథ్ కి నిజమైన నివాళులు," అని నామ అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా వెంగళరావు డివిజన్ కార్పొరేటర్ దేదీప్య రావు కార్యాలయంలో మాజీ ఎంపీ నామ, ఎంఎల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యే డా. సంజయ్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఉప ఎన్నికల ప్రచార వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతు కూడగడుతూ పలువరు ప్రముఖులను కలిశారు. గోపీనాథ్ ప్రజల మధ్య కలిసిపోయి పనిచేసిన నాయకుడని, ఆయన సేవా విలువలను సునీతమ్మ ముందుకు తీసుకెళ్తున్నందుకు ప్రజలు ఆశీర్వాదాలు అందించాలని నామ కోరారు. బిఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందేలా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ఈ ఉప ఎన్నికలో ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉందని, సునీతమ్మ గెలుపు తథ్యమని నామ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నేతలు తాళ్లూరి జీవన్ కుమార్, బెల్లం వేణుగోపాల్,వెంగళరావు డివిజన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కేతినేని రామారావు,మంచిరెడ్డి బంటి,స్థానిక బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# నవీన్ యాదవ్ గెలుపు తథ్యం

- **కాంగ్రెస్ నాయకులు కోళ్ల వెంకటేష్.**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 4 (ప్రజాస్వరం):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు తథ్యమని కాంగ్రెస్ నాయకులు కోళ్ల వెంకటేష్ తెలిపారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి నుంచి డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ సారథ్యంలో జూబ్లీహిల్స్ పరిధిలోని షేక్ పేట ప్రాంతంలో మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తాడని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్,రవి యాదవ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.





# నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలి

- **నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్**
- **నాయి బ్రాహ్మణుల ప్రతి షాపుకి రేట్ల పట్టిక, ఐడి కార్డులు పంపిణీ**

**ఖమ్మం,నవంబర్ 4 (ప్రజాస్వరం):**

తరతరాలుగా సమాజ సేవే లక్ష్యంగా కులవృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ అన్నారు. ఖమ్మం నగరంతో పాటు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణులకు తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన ఐడి కార్డులతో పాటు రేట్ల పట్టికను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు తమ కులవృత్తిని కాపాడుకుంటూ సమాజంలో గౌరవంగా ఉండేందుకు ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనాదిగా వస్తున్న కులవృత్తిని సమాజ సేవలో భాగంగా జీవనోపాధి కొరకు మాత్రమే నాయి బ్రాహ్మణులు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. కానీ ఆర్థిక సంపాదనే ధ్యేయంగా కొన్ని కార్పొరేట్ శక్తులు నాయి బ్రాహ్మణుల చేతుల్లో ఉన్నటువంటి కులవృత్తులను కొల్లగొట్టి, వ్యాపారం ఎవరైనా ఎక్కడైనా చేయవచ్చు అనే కుటిల బుద్ధితో వ్యాపారాలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వాటన్నింటినీ ఎదుర్కోవటానికి నాయి బ్రాహ్మణులు సిద్ధంగా ఉండాలని గుర్తు చేశారు. కార్పోరేట్ శక్తులు చేసేది వ్యాపార దృక్పథమే కానీ సమాజానికి మేలు చేసేదిగా ఉండదని, ప్రజలు కూడా గమనించాలని పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి కార్యాన్ని కూడా స్వయాన ఇంటికి వెళ్లి సేవలు అందిస్తారని అందుకే నాయి బ్రాహ్మణులకు సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో ఉన్న నాయి బ్రాహ్మణ సోదరులందరికీ షాపు షాపుకి రేట్ల పట్టిక, షాపులలో పనిచేసే వారికి యలమందల జగదీష్ తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన సంఘ ఐడీ కార్డ్స్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ను సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నంద్యాల నరసింహారావు,నగర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, సంఘ సభ్యులు,నగర ఉపాధ్యక్షులు శ్రీరాముల విజయ్, నగర సహాయ కార్యదర్శి సురభి సందీప్,ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి,వరంగల్ క్రాస్ రోడ్డు అధ్యక్షులు మాదాపూర్ సైదులు,ప్రధాన కార్యదర్శి శ్రీరాముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి 7 లక్షల ఎల్ఓసి మంజూరు

- **ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు.**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 4(ప్రజాస్వరం):**

ఖిల్లా గణపురం మండలం మానాజీపేట గ్రామానికి చెందిన చెవిటి బాలుడి శస్త్ర చికిత్స నిమిత్తం ఏడు లక్షలు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మానాజీపేటకు చెందిన రాజేష్ కుమారుడు అభిదేవ్ వినికిడి సమస్యతో బాధపడుతున్నాడు. ఖరీదైన శస్త్ర చికిత్స కు డబ్బులు లేకపోవడంతో వారు ఎమ్మెల్యే మెగా రెడ్డికి విన్నవించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుంచి ఏడు లక్షలు మంజూరు చేయించడంతో బాధిత కుటుంబీకులతోపాటు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సతీష్ మరికొందరు ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# నిధులు నిరంజనుడివి.. ప్రగల్భాలు మేఘారెడ్డివి

- **పాలిటెక్నిక్ నిధులపై పదేపదే అబద్ధాలు చెబుతున్న ఎమ్మెల్యే.**
- **జీవోలు మార్చి నిధులు తెచ్చామంటే ఎలా.?**
- **బిఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్.**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 4(ప్రజాస్వరం):**

వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పునర్నిర్మాణంతో పాటు వసతి గృహాలకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి 22 కోట్లు మంజూరు చేయిస్తే జీవోలు మార్చి కొత్త జీవో ద్వారా 13.15 కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రగల్భాలు పలకడం సరికాదని బిఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరంజన్ రెడ్డి 22 కోట్లు మంజూరు చేయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే మేఘారెడ్డి పదేపదే ఆ నిధులపై విమర్శలు గుప్పిస్తూ వస్తున్నారని అదే క్రమంలో మళ్లీ 22 కోట్లకు బదులు 13.15 కోట్లు మంజూరైనట్లు ప్రకటనలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మెగారెడ్డి కొత్త అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి తన ప్రతిష్టను పెంచుకోవాలని హితవు పలికారు.

# కష్టపడే వారికి వైయస్సార్సీపీలో గుర్తింపు

- **ప్రతి కార్యకర్త యాప్ లో అప్లోడ్ చేయండి**
- **సమన్వయ కమిటీలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి**

**విశాఖపట్నం,నవంబర్ 4(ప్రజాస్వరం):**

పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా సేవలందించే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజక వర్గ సమన్వయ కర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఆసీలమెట్ట కార్యాలయంలో మంగళవారం దక్షిణ వైయస్సార్సీపీ శ్రేణులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ వైయస్సార్సీపి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. వైయస్సార్సీపి యాప్ లో ప్రతి కార్యకర్త వారి వ్యక్తిగత సమాచారంతోపాటు పార్టీ తరఫున చేసే రోజువారి ఆక్టివిటీస్ నీ అప్లోడ్ చేయాలన్నారు. దీని ద్వారా ఇటువంటి సిఫార్సులు లేకుండా అధిష్టానం నేరుగా వారిని గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే పదవుల్లో చోటు కల్పిస్తారని వాసుపల్లి చెప్పారు. వైయస్సార్సీపీ కుటుంబ సభ్యులందరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక ప్రజా వ్యతిరేక పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన బూటక హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ పార్టీ పట్టిష్టకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ విభాగం ఛైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు, దక్షిణ వైఎస్ఆర్సీపి వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు,సీనియర్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ నిర్లక్ష్యం విడనాడండి ఆటోనగర్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించండి.

**విశాఖపట్నం, నవంబర్ 4(ప్రజాస్వరం):**

విశాఖపట్నంలో ఆటో పార్ట్స్ ఆటోమొబైల్ కార్మికులు అలాగే దీనికి సంబంధించిన ఆటో మొబైల్ సంబంధించిన 20000 మంది కార్మికుల యొక్క ఉపాధిని కాపాడాలని కోరుతూ ఈరోజు సిఐటియూ ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. అయితే ఈరోజు కలెక్టర్ కనుమ మీగ్రామంలో 157.77ఎకరాలుఏదైతే ఆటోనగర్ కోసం స్థలం కేటాయించారు .దాంట్లో ఆటోనగర్ నిర్మాణం పనులు మాత్రం జరగట్లేదు. అధికారులకి అనేకసార్లు సంప్రదించడం జరిగింది అర్జీలు పెట్టుకోవడం జరిగింది అలాగే కలెక్టర్ కి అలాగే ఆంధ్రప్రదేశ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వారికి ఏపీఐఐసీ వారికి కూడా అనేక సందర్భాల్లో కలవడం జరిగింది. చంద్రబాబునాయుడు ప్రభుత్వం గతంలో 2018లో కనుమ గ్రామంలో ఆటో నగరం కోసం అక్కడ స్థలం కేటాయించారు . అందుకు ప్రభుత్వం అధికారికంగా జీవో కూడా ఇచ్చి నిధులు కూడా మంజూరు చేసింది .దానికి సంబంధించిన నిధులు కూడా కేటాయించారు అయితే ఇప్పటివరకు కూడా ఆటోనగర్ పనులు మాత్రం ప్రారంభించలేదు . గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కార్మికులు న్యాయం చేస్తానని చెప్పి మోసం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ఆటోనగర్ నిర్మాణం కోసం కేటాయించిన భూములను ఆటోనగర్ నిర్మాణం పనుల నిమిత్తం ఇవ్వాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాతపూర్వకంగా తెలియజేసిన జిల్లాలో ఉన్నటువంటి ఏపీఐఐసీ అధికారులు గానీ జిల్లా అధికారులు గానీ ఆ విధంగా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ కార్మికులను మోసం చేసే విధంగా వ్యవహరించడం చాలా అన్యాయం. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించనున్నట్లుగా ఈరోజు జిల్లా యంత్రాంగం వ్యవహరించడం విచారించవలసిన విషయం. విశాఖ నగరాన్ని కాలుష్య నగర రహితంగా తీర్చిదిద్దాలని గతంలో చంద్రబాబు నాయుడు ఆశించారు ఆ విధంగా ఆరోజు ఆటో నిర్మాణం కోసం ఆటోనగర్ నిర్మాణం కోసం స్థలం కూడా కేటాయించారు. ఇప్పటికైనా అధికారి యంత్రాంగం ఆటోనగర్ నిర్మాణ పనులు వేగవంతం చేసి కార్మికులందరికీ ఆటోనగర్లో కితల్లించే విధంగా చూడాలి.మొత్తం 20వేల కుటుంబాలు ఆటోనగర్ నిర్మాణం జరగక పోవడంతో వీధిన పడ్డారు . ఎందుకంటే ఈ మధ్యకాలంలో స్మార్ట్ సిటీ పేరుతో మొత్తం రోడ్డు మీద బ్రతుకుతున్న కార్మికులందరికీ కూడా వీధులు పాలు చేసేటట్టు బడ్డీలు అలాగే తోపుడుబండ్లు అలాగే ఏవైతే రోడ్డుకు అడ్డంగా ఉన్నాయని చెప్పి మొత్తం అంతా కూడా బ్రతుకుల్లో నీళ్లు పోయడం జరుగుతుంది .ఇటువంటి పరిస్థితులు 20 కుటుంబాలు రోడ్డున పడతాయి ఈరోజు 10 లక్షలు 10 లక్షలు కోర్టులతోనే పెట్టుబడులు పెట్టి దాదాపు 7 లక్షల మందికి ఉద్యోగాలు ఇప్పిస్తాం ఉపాధి కల్పిస్తామని మన నారా లోకేష్ ఈ మధ్యనే ప్రకటించారు .మరి ఇక్కడ ఆల్రెడీ ఎటువంటి ప్రభుత్వం దగ్గరనుంచి ఎటువంటి డిమాండ్ చేయకుండా ఎటువంటి సహాయం కోరుకుంటా స్వయంగా ఉపాధితో బ్రతుకుతున్నాయి 20,000 మంది కుటుంబాల్ని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది ఎస్సీ జడ్డు అలాగే కార్పొరేట్ కంపెనీలకి మల్టీనేషన్ కంపెనీలకి పెద్ద ఎత్తున రాయితీలు ఇస్తూ . 20,000 మంది కుటుంబాలను రోడ్డున పడేసే విధంగా వ్యవహరిస్తున్నారు. మొబైల్ , మెకానిక్, టింకరింగ్, లారీ బాడీ బిల్డింగ్, ఎలక్ట్రికల్ మెకానిక్స్, ఆటో మెకానిక్స్, స్క్రాప్ వర్కర్స్ అందర్నీ కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలు పైన ఉంది. ప్రభుత్వానికి ఉంది అందుకనే ఈరోజు చంద్రబాబు నాయుడు ఏదైతే ఆరోజు అధికారంలో ఉన్నప్పుడు స్థలం కేటాయించి ఆటోనగర్ కోసం మొత్తం అన్ని ఏర్పాట్లు చేశారు .ఇప్పుడు మళ్లీ తిరిగి అధికారంలో ఉన్నారు కాబట్టి ఈ కార్మికులకి అనుకూలమైన వైఖరి తీసుకోవాలని కార్మికులకు ఉపాధి కాపాడి విధంగా ఆటోనగర్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చెయ్యాలి.గతంలో ఆ ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వం చేసైనా పనులు ఈ ప్రభుత్వం కూడా చేస్తే కార్మికులు చాలా నష్టపోతారు. చాలా అన్యాయానికి గురవుతారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే దీని మీద చర్య తీసుకోవాలి ఏవైతే వాగ్దానాలు చేసిందో ఆటోనగర్ నిర్మాణం కోసం ఆ వాగ్దానాన్ని వెంటనే నెరవేర్చడండి. సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు వై రాజు స్క్రాప్ వర్కర్స్ ఆటో యూనియన్ జనరల్ సెక్రెటరీ గణేష్ సిఐటియు జగదాంబ జోన్ సెక్రటరీ కర్రి చంద్రశేఖర్ ఆటో వర్కర్స్ సమీర్ మిగతా కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# లోన్ యాప్ వేధింపులు భరించలేక యువకుడి ఆత్మహత్య



**రామాయంపేట, (ప్రజా సర్వం) :**

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో నివాసముండే సామల శ్రీశైలం (35) అనే యువకుడు ప్రైవేట్ జాబ్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ అవసరాల నిమిత్తం లోన్ యాప్ లో 80 వేల రూపాయల డబ్బులు తీసుకున్నారు, అవి కాస్త ఒక్క లక్ష 90 వేల రూపాయలు కట్టాలని రెండు రోజుల క్రితం లోన్ యాప్ సిబ్బంది ఇంటికి వచ్చారని, రెండు రోజుల్లో డబ్బు కట్టకుంటే ఇంటి ముందు కూర్చుంటామని బెదిరింపులకు పాల్పడడంతో ఆందోళనకు గురైన శ్రీశైలం ఇంటి నుండి వెళ్లిపోయారు. గ్రామ శివారులో పురుగుల మందు సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోగా బంధువులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శ్రీశైలం మృతి చెందారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లోన్ యాప్ సిబ్బంది వేధింపుల వల్లే తమకుమారుడు ఆత్మహత్య చేసుకున్నారని తండ్రి మల్లేశం తెలిపారు.

# కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**రామాయంపేట, (ప్రజా సర్వం) :**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం దంతేపల్లి సుభాష్ తండా లో కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని ఎమ్మెల్యే రోహిత్ రావు పరామర్శించారు. హలవత్ ప్రకాష్ అనే కాంగ్రెస్ కార్యకర్త ఇటీవల గుండెపోటుతో మరణించారు. ప్రకాష్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యకర్తల కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి చౌదరి సుప్రభాతం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేమి యాదగిరి,మాజీ ఎంపీటీసీ నాగులు, పాండు నాయక్, దుర్గా నాయక్, హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ నేతల ప్రచారం



**మనోహరబాద్, ప్రజాస్వరం :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా ఎర్రగడ్డ రాజీవ్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తరుపున ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ మనోహరబాద్ బీఆర్ఎస్ నాయకులు పురం రవి , పర్కిబండ మాజీ సర్పంచ్ అర్జున్ , మెదక్ జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గౌతోజిగూడ తాజా మాజీ ఉప సర్పంచ్ పంచమి రేణు కుమార్ , నాయకులు పంజాల భిక్షపతి , నీలం సాయికుమార్ , ఏమా మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# హరీశ్‌రావుకు నేతల పరామర్శ

**రామయంపేట, ప్రజాసర్వం :**

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం హరీష్ రావును పరామర్శించారు. హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మరణించడంతో ఆయన ఇంటికి వెళ్లిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ భాదే చంద్రం, విద్యాకర్ రాజ్ , చింతల రాములు,చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. హరీష్ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# పారదర్శకంగా చేప పిల్లల పంపిణీ

- **ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా స్వరం :**



నీటి వనరుల్లో చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో చేప పిల్లల పంపిణీపై మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఇంచార్జ్ కలెక్టర్, సంబంధిత మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. చేప పిల్లల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో చేప పిల్లల పంపిణీ విడుదల పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. కాలుష్యం అధికంగా ఉన్న నీటి వనరులలో, వరద అధికంగా వస్తూ ఓవర్ ఫ్లో అవుతున్న నీటి వనరులలో చేప పిల్లలను వెంటనే విడుదల చేయవద్దన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 882 చెరువులలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. 35 40 ఎం.ఎం., 80100 ఎం.ఎం. సైజ్ చేప పిల్లలు నీటి వనరుల ఆధారంగా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. ఎంపిడిఓ, ఇరిగేషన్ ఏఈ, మండల వ్యవసాయ అధికారి, ఫిషరిస్ కోఆపరేటివ్, ఆపరేటివ్ సోసైటీ అధ్యక్షులు, మత్స్యకార సంఘాల సభ్యులతో మండల స్థాయి కమిటీలు, పంచాయతీ కార్యదర్శి, ఏ.ఈ.ఓ, ఫిషరీస్ కో ఆపరేటివ్ సభ్యులతో గ్రామ కమిటీలను గురువారం నాటికి ఏర్పాటు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో వేసే చేప పిల్లల పంపిణీ వివరాలు టీమత్స్య యాప్ లో నమోదు చేయాలన్నారు. నీటి వనరుల్లో నిర్దిష్ట సంఖ్య, సైజ్ లో చేప పిల్లలు విడుదల చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. 35 40 ఎం.ఎం. చేప పిల్లల ప్యాకేట్స్ మండలానికి వస్తాయని, వాటిని ర్యాండెంగా క్రాస్ చెక్ చేసి నిర్దిష్ట సంఖ్యలో చేప పిల్లలు ఉన్నాయా లేదా ధృవీకరించుకోవాలని అన్నారు. ప్యాకెట్ లో ఆక్సిజన్ సరిగ్గా ఉండేలా చూడాలన్నారు. నీటి వనరుల్లో చేపలు విడుదల చేసే సమయంలో కమిటీ సభ్యులు, మత్స్యకారులు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. మత్స్యకార కో ఆపరేటివ్ సోసైటీ సభ్యులతో చర్చించి చేప పిల్లలు విడుదల షెడ్యూల్ తయారు చేసుకొని 15 రోజులలో చేప పిల్లల విడుదల పూర్తి అయ్యేలా చూడాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజూ చేప పిల్లల విడుదలకు సంబంధించి నివేదిక రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, వ్యవసాయ శాఖ ఏడిఏలు, నీటి పారుదల శాఖ అధికారులు, ఎంపీడీఓ లు, మత్స్య శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**జవహర్ నగర్, నవంబర్ 4, ప్రజాస్వరం:**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీసీల రిజర్వేషన్ సాధన సమితి పిలుపు మేరకు బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని మంగళవారం కాప్రా తాహసిల్దార్ మెమోరాండం అందజేశారు. అనంతరం జవహర్ నగర్ బీసీ కన్వీనర్లు మాట్లాడుతూ కేంద్రం వెంటనే బీసీ బిల్లును 9 వ షెడ్యూల్లో చేర్చాలని చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లికేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని, రాబోయే శీతకాల శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జవహర్ నగర్ బీసీల ఐక్య వేదిక కన్వీనర్ మరోజు సోమచారి, వజ్రోజు వెంకటాచారి, బండ కింది ప్రసాద్ గౌడ్ ,పాక దేవేందర్ గంగపుత్ర, రేగోటి సురేష్ పద్మశాలి, కేకే చారి, యకాచారి, శనిగరం నరసింహ రజక, బోయిన్పల్లి నరసింహ, నరేష్ గౌడ్, బత్తిని అశోక్, తదితరులు పాల్గొన్నారు.





## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- **మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్**

**శామీర్‌పేట, నవంబర్ 4 (ప్రజాస్వరం) :**

మేడ్చల్ జిల్లా మత్స్యశాఖ కార్యాలయం వద్ద ఆరున్నర లక్షల చేప పిల్లలనుమంగళవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమ కోసం మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ నేతృత్వంలో రేవంత్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మత్స్యకారులను ఆదుకునేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్ని చెరువులు ఉన్నా అన్ని చెరువులలో సొసైటీల ద్వారా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఉంటుందని దీనికి ఎలాంటి పరిమితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారిని సుకృతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు మన్నె రాజు, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షులు తుంకి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తుంకి బిక్షపతి, రేగు రాజు, మాజీ కౌన్సిలర్ చాప రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డుపై భారీ గుంతలు.. పట్టించుకోని అధికారులు

**రామాయంపేట, ప్రజా సర్వం :**

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారులు అధ్వానంగా మారాయి. మెదక్‌సిద్దిపేట ప్రధాన రహదారి పై భారీ గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. స్థానిక బజాజ్ షోరూం సమీపంలో భారీ గుంతలు ఏర్పడగా వాటి చుట్టూ బండరాళ్లు పెట్టారు. ఏదైనా ప్రమాదం జరిగితే భారీ నష్టం జరిగే అవకాశం ఉందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# లబ్ధిదారులకు 'డబుల్' ఇండ్లు కేటాయింపు

- **జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా స్వరం :**








ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా లబ్ధిదారులకు కేటాయింపు చేశామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసి మాట్లాడుతూ, నేడు జరిగిన అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో నిర్మించిన 48 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశామని, ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్ధిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ వహీద్, ఈడిఎం దుర్గా ప్రసాద్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజుల క్రితం కొత్తపల్లి మల్లయ్య అదృశ్యం

**దౌల్తాబాద్, నవంబర్ 4 (ప్రజాస్వరం) :**

మూడు రోజుల క్రితం వ్యక్తి అదృశ్యమైన సంఘటన రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మల్లమొల్ల మల్లయ్య (50). మూడు రోజుల క్రితం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ లో అమీర్ పేట్ డివిజన్ లో నాగార్జున కాలనీలో ఉపఎన్నికల ప్రచారంలో డప్పు కొట్టడానికి వెళ్ళాడు. ప్రచారం కొనసాగుతున్న క్రమంలో అక్కడ నుంచి బీడీ తాగడానికి బయటకివచ్చాడు.ప్రరచారంలో మిగతా సభ్యులు ఆ కాలనీ నుంచి వెళ్లిపోయారు. మల్లయ్య మాత్రం తనతో పాటు ప్రచారం చేస్తున్న వ్యక్తులు ఎటు వెళ్లారో తెలియక అదృశ్యమయ్యాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా బంధువులకు వద్ద ఆరా తీసినా




ఇప్పటివరకు మల్లయ్య ఆచూకీ లభించలేదు. ఎవరికైనా కనబడినచో 9542205710,8790757193 ఫోన్ నంబరులకు సమాచారం అందించాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు.

# నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి







- **నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాస్వరం :**

తరతరాలుగా సమాజ సేవే లక్ష్యంగా కులవృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు గౌరవం ఇవ్వాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ అన్నారు. ఖమ్మం నగరంతో పాటు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణులకు అధ్యక్షులు యలమందల జగదీష్ తన సొంత ఖర్చులతో కులవృత్తినే నమ్ముకున్న నాయి బ్రాహ్మణులకు ఐడి కార్డులతో పాటు రేట్ల పట్టికను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు తమ కులవృత్తిని కాపాడుకుంటూ సమాజంలో గౌరవంగా ఉండేందుకు ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనాదిగా వస్తున్న కులవృత్తిని సమాజ సేవలో భాగంగా జీవనోపాధి కొరకు మాత్రమే నాయి బ్రాహ్మణులు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. కానీ ఆర్థిక సంపాదనే ధ్యేయంగా కొన్ని కార్పొరేట్ శక్తులు నాయి బ్రాహ్మణుల చేతుల్లో ఉన్నటువంటి కులవృత్తులను కొల్లగొట్టి, వ్యాపారం ఎవరైనా ఎక్కడైనా చేయవచ్చు అనే కుటిల బుద్ధితో వ్యాపారాలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వాటన్నింటినీ ఎదుర్కోవటానికి నాయి బ్రాహ్మణులు సిద్ధంగా ఉండాలని గుర్తు చేశారు. కార్పోరేట్ శక్తులు చేసేది వ్యాపార దృక్పథమే కానీ సమాజానికి మేలు చేసేదిగా ఉండదని, ప్రజలు కూడా గమనించాలని పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి కార్యాన్ని కూడా స్వయాన ఇంటికి వెళ్లి సేవలు అందిస్తారని అందుకే నాయి బ్రాహ్మణులకు సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో ఉన్న నాయి బ్రాహ్మణ సోదరులందరికీ షాపు షాపుకి రేట్ల పట్టిక, షాపులలో పనిచేసే ప్రతి సభ్యుడికి అధ్యక్షులు యలమందల జగదీష్ తన సొంత ఖర్చులతో సంఘ ఐడీ కార్డ్స్ ఇవ్వడం జరిగినది. అనంతరం నగర అధ్యక్షులు యలమందల జగదీష్‌ను సంఘ సభ్యులు అంత కలిసి శాలువాలు తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నంద్యాల నరసింహారావు, నగర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, సంఘ సభ్యులు, నగర ఉపాధ్యక్షులు శ్రీరాముల విజయ్, నగర సహాయ కార్యదర్శి సురభి సందీప్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి, వరంగల్ క్రాస్ రోడ్డు అధ్యక్షులు సైదులు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి

- **ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
- **విద్యార్థుల హాజరు శాతంపై దృష్టి పెట్టాలి**
- **ప్రభుత్వ విద్యా సంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, సమస్యలపై సమీక్ష**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాస్వరం :**

జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా పని చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోనిప్రభుత్వవిద్యాసంస్థలపనితీరుపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత శాఖల అధికారులు, కెజిబివి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్స్, కాంప్లెక్ హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ లతో సమీక్షించారు. ఎఫ్.ఆర్.ఎస్, అపార్, ఆధార్ కార్డు, పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత, తదితర అంశాలపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు చాలా కీలకమని, జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల నుంచి 10వ తరగతి, ఇంటర్ చదివే పిల్లలు రాబోయే పబ్లిక్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వారానికి రెండుసార్లు ఫోన్ చేసి పిల్లల చదువుపై ఫాలో అప్ చేయాలని అన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు పరిశీలించి, అందులో వారికి అవసరమైన మేర అదనపు శిక్షణ అందించాలని, ముఖ్యమైన పాఠ్యాంశాలను అనేకసార్లు బోధిస్తూ పాస్ అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని, ప్రతి క్యాటగిరిలోని విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ లో వంద శాతం నమోదయి, హాజరు వేయాలని, విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టాలని, గైర్హాజరవుతున్న విద్యార్థులను ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థికి అపార్ నెంబర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు గల సమస్యలు గుర్తించి, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్




జిల్లా కలెక్టర్ తెలిపారు. యుడైస్ పోర్టల్ లో నమోదైన ప్రతి విద్యార్థి వివరాలు నమోదు చేయాలన్నారు. మండల విద్యాధికారులు సమర్థవంతంగా పర్యవేక్షణ చేయాలన్నారు. మండలవారిగా, విద్యా సంస్థల వారిగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం సమీక్ష చేసి, హాజరు శాతం 90 శాతానికి ఎక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపాళ్లు ఎవరి విధులు వారు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అదేవిధంగా హైస్కూల్ హెడ్ మాస్టర్ల హ్యాండ్ బుక్ ను ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారులు, కేజీబివి ప్రత్యేక అధికారులు, కళాశాల ప్రిన్సిపల్స్, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ప్రచారంలో మనోహరబాద్ నేతలు

**మనోహరాబాద్, (ప్రజాస్వరం ) :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం జరుగుతున్న ఇంటింటి ప్రచారంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తో కలిసి మనోహరబాద్ మండల కాంగ్రెస్ నాయకులు బిజీబిజీగా మారారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి తోపాటు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ఆ నియోజకవర్గ ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. నవీన్ యాదవ్ కు అనుకూలంగా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని వారు వెల్లడించారు. మనోహరాబాద్ మండల వైస్ ఎంపీపీ విటల్, గోపి, సత్తి, శీను, శ్రీనివాస్, రాజు, నాగ తదితరులు పాల్గొన్నారు.





## అనుమతి లేకుండా డీజే ఉపయోగిస్తే
# సహించేది లేదు

- **రాయపోల్ ఎస్ఐ మానస**



**దౌల్తాబాద్, నవంబర్ 4 (ప్రజాస్వరం) :**
రాయపోల్ మండల పరిధిలో వివాహ శుభకార్యాలకు ఊరేగింపులకు ఇతర కార్యక్రమాలకు డీజే ఉపయోగిస్తే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ప్రజలకు డీజే యజమానులకు ఆపరేటర్లకు తెలియజేయడం జరుగుతుందని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస అన్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సిటీ పోలీస్ యాక్ట్ అమరులో ఉన్న సందర్భంగా వివాహ ఊరేగింపులు కానీ పార్టీల సమావేశాలు ఇతర ఎలాంటి కార్యక్రమాలకైనా డీజే ఉపయోగిస్తే తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ లో అనుమతి తీసుకోవాలని రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిదిలోగల డీజే యజమానులకు, ఆపరేటర్లను తెలపడం జరుగుతుందన్నారు. అలాగే అనుమతి తీసుకున్న సమయం ప్రకారం మాత్రమే డీజే ఉపయోగించాలని సూచించారు. రాత్రి 10:00 గంటల తర్వాత డీజే ఉపయోగించరాదు. అనుమతి లేకుండా డీజే ఉపయోగించిన లేదా ఇచ్చిన సమయం కన్నా ఎక్కువ సమయం డీజే ని ఉపయోగించిన డీజేకి ఉపయోగించే పరికరాలు, వాహనాలను సీజ్ చేసి అట్టి వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాబట్టి డీజే యజమానులు మరియు ఆపరేటర్లు పోలీసు శాఖకు సహకరించగలరని అలాగే అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేయకూడదన్నారు. కావున ఇట్టి ఆదేశాలను అతిక్రమించిన వారు చట్టరీత్యా చర్యలకు బాధ్యులు అవుతారని తెలియజేశారు.

# గొల్లపల్లి కనకయ్య పరామర్శ



- **దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**దౌల్తాబాద్, నవంబర్ 4 (ప్రజాస్వరం) :**
రాయపోల్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య యాదవ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని మంగళవారం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో పరామర్శించి, మనోధైర్యం కల్పించిన మన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. వారి తో పాటు దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి పాటు తదితరులు ఉన్నారు.

# జూబ్లీహిల్స్‌లో జోరుగా ప్రచారం

**దౌల్తాబాద్, (ప్రజాస్వరం) :**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట డివిజన్ సమతా కాలనీలో ఇంటింటి ప్రచారంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట డివిజన్ 4,5 వ వార్డులలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ప్రచారంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి గార్లు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా మన అభిమాన దుబ్బాక ప్రియతమ నాయకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న యువ, ప్రజా సంకల్పంతో నిండిన అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించడం ఎంతో కీలకమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ పేట డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం






- **బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి**

**దౌల్తాబాద్, నవంబర్ 4 (ప్రజాస్వరం) :**
బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కష్టసుఖాలలో ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు అనుమండ్ల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండల బీఆర్ఎస్వి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాజీపూర్ గ్రామానికి చెందిన రాయపోల్ బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఉప్పల భార్గవ్ వాళ్ళ చిన్న నాన్న బాల వీరయ్య అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. అలాగే టెంకంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్వి మండల నాయకులు తిరుపతి, కిషన్ వాళ్ళ తాత తిరుపతి యాదయ్య అకస్మాత్తుగా మరణించారు. ఇట్టి విషయం తెలుసుకుని ఆయా గ్రామాలలో వారి ఇరువురి కుటుంబాలను పరామర్శించడం జరిగిందన్నారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం అధైర్యపడవద్దని మనోధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తిరుపతి నర్సింలు, రామచంద్రం గౌడ్, మాజీ రైల్వే బోర్డు సభ్యులు రేకుల లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు ఎనుముల మల్లారెడ్డి, మంతూర్ యాదగిరి గౌడ్, ఆనందరావు, విఠల్, మహేష్ పాల్గొన్నారు.





ABSTRACT
HIGHER EDUCATION - Budget Estimates 2025-26 – Construction of First & Second floor over existing new block and Construction of new Hostel buildings for Boys & Girls at KDR Government Polytechnic, Wanaparthy - Administrative Sanction of Rs.1315.00 Lakhs - Orders - Issued.

HIGHER EDUCATION (TE) DEPARTMENT

G.O.Rt.No. 169 Dated: 31-10-2025
Read:-
From the Commissioner of Technical Education, Hyderabad Lr.No.CTE-SCHM/SCHM/28/2019,dt:18.03.202&14.08.2025.
*****

ORDER:-
In the reference read above, the Commissioner of Technical Education, Hyderabad has stated that the Principal (FAC), KDR Government Polytechnic, Wanaparthy, has submitted estimates for Rs. 1315.00 Lakhs prepared by Executive Engineer, TSEWIDC, Mahabubnagar for Construction of First & Second floor over existing new block and Construction of new Hostel buildings for Boys & Girls in KDR Government Polytechnic, Wanaparthy and requested the Commissioner of Technical Education, Hyderabad to arrange Administrative Sanction and sanction the budget for the above said works of the Polytechnic. Therefore, the CTE has requested to accord Administrative Sanction of Rs.1315.00 Lakhs (Rupees Thirteen Crores and Fifteen Lakhs only) under the Head of Account 4202-02-104-25-74-530-531 towards Construction of First & Second floor over existing new block and Construction of new Hostel buildings for Boys & Girls at KDR Government Polytechnic, Wanaparthy.

2. Government after examination of the proposal, here by accord administrative Sanction of Rs.1315.00 Lakhs (Rupees Thirteen Crores and Fifteen Lakhs only) towards Construction of First & Second floor over existing new block and Construction of new Hostel buildings for Boys & Girls at KDR Government Polytechnic, Wanaparthy under the Head of Account 4202-02-104-25-74-530-531.

3. The Commissioner of Technical Education, Telangana State, Hyderabad shall take necessary action accordingly.

4. This order issues with the concurrence of the Fin. (EBS.IV) Dept. vide U.O.Note.No.3270576/97/A2/EBS.IV/HE/2025, dt:09.09.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.YOGITA RANA
SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of Technical Education, Hyderabad

## వనపర్తి పాలిటెక్నిక్ వసతి గృహాల నిర్మాణానికి 13.15 కోట్లు మంజూరు.

- **ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 4 (ప్రజాస్వరం):**

వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల బాల బాలికల వసతి గృహాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 13.15 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుంచి జీవో 169 జారీ అయినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ,జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిగ్ బాస్ ఫేమ్ శ్రీజ దమ్ముకు ఆత్మీయ సత్కారం



- **ప్రోత్సాహకుల అభిమానం మరువలేనిది**
- **ఆడపులిగా హౌస్ లో గుర్తింపు సంపాదించుకున్న ఓటు వేసిన వారందరికీ కృతజ్ఞతలు**

**అక్కయ్యపాలెం,నవంబర్ 4(ప్రజాస్వరం):**

బిగ్ బాస్ సీజన్ 9 లో ఐదు వారాలకు పైగా తన ఆటపాటలతో మెప్పించిన శ్రీజ దమ్ముకు కుటుంబ సభ్యులు.. సన్నిహితులు ఆత్మీయ సత్కారం నిర్వహించారు.. మంగళవారం అక్కయ్యపాలెం రైతు బజార్ వద్ద సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో శ్రీజ దమ్ము అభినందన సభ జరిగింది.శ్రీజ బాబాయ్,పిన్ని గంట్ల శ్రీనుబాబు సత్యవతి దంపతులు నిర్వహించిన ఈ సభలో శ్రీజ దమ్ము మాట్లాడుతూ తనను బిగ్ బాస్ లో ప్రోత్సహించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సాఫ్ట్ వేర్ రంగంలో ఏడాదికి 25 లక్షల వేతనం పొందుతున్న తాను కేవలం బిగ్ బాస్ పై ఫ్యాషన్ తోనే వెళ్లడం జరిగింది అన్నారు.. కామనర్ గా అగ్నిపరీక్షతోపాటు అనేక ఈవెంట్ లలో విజయం సాధించి బిగ్ బాస్ హౌస్ లోకి అడుగు పెట్టానన్నారు.. లక్షలాది మంది పోటీ పడినప్పటికీ ఎవరికి రాని అవకాశం తనకు లభించింది అన్నారు.ఐదు వారాలకు పైగా తాను హౌస్ లో కొనసాగానని ఆ సమయంలో తనకు ఎంతో మంది ఓటు వేసి మద్దతుగా నిలిచారన్నారు.. తెలుగు రాష్ట్రాల లో అనేకమంది ప్రోత్సాహకులు తనను ఆదరించారన్నారు.. తాను బయట ఎలా ఉంటానోబిగ్ బాస్ హౌస్ లోకూడా అదేరీతిన తన ఆట తీరును ప్రదర్శించాను అన్నారు.ఆడపులిగా తనకు గుర్తింపు లభించింది అన్నారు.. అయితే ఎలిమినేషన్ పద్ధతి సరిగ్గా లేకపోయినప్పటికీ తాను ప్రజల హృదయాలను గెలుచుకున్నానని అంతకుమించిన కప్పు మరోటి ఉండదన్నారు.. ఈ సందర్భంగా పలువురు శ్రీజ దమ్మును ఘనంగా సత్కరించారు.. శ్రీజ తండ్రి దమ్ము శ్రీనివాసరావు లావణ్య దంపతులు తన కుమార్తెను ప్రోత్సహించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.కేవలం కుటుంబ సభ్యులు అంతా పాల్గొనీ శ్రీజ దమ్ముకు ఘనంగా సత్కారం చేశారు.




## రాచకొండ షీ టీమ్స్ తుపాకీలా పనిచేస్తున్న సిబ్బంది

- **మహిళల భద్రతే లక్ష్యం – రాచకొండ షీ టీమ్స్ దూకుడు**

**రాచకొండ,నవంబర్ 4 (ప్రజాస్వరం)**

మహిళల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని రాచకొండ పోలీసు కమిషనర్ జి. సుధీర్ బాబు (ఐపీఎస్) స్పష్టం చేశారు. బాలికలను, మహిళలను వేధించే దుర్మార్గులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు వంటి బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీ దళాలతో షీ టీమ్స్ నిఘా ఉంచుతున్నాయని ఆయన తెలిపారు.

**194 ఫిర్యాదులు – 127 మంది పట్టుబాటు**

గత నెల 16 నుంచి 31 వరకు మొత్తం 194 ఫిర్యాదులు అందాయని మహిళా భద్రత విభాగం ఉప కమిషనర్ టి. ఉషారాణి వెల్లడించారు. వీటిలో ఫోన్ ద్వారా వేధింపులు 40, సామాజిక మాధ్యమాల ద్వారా 74, నేరుగా వేధింపులు 80 ఉన్నట్లు తెలిపారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా మొత్తం 127 మందిని (పెద్దవారు 80, చిన్నవారు 47) షీ టీమ్స్ అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారందరికీ ఎల్బీ నగర్‌లోని కమిషనర్ కార్యాలయంలో కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారని ఉషారాణి వివరించారు.

ఒక యువతిని పాఠశాల రోజుల నుంచే వేధిస్తున్న యువకుడు ఆమెను పది లక్షలు డిమాండ్ చేసినట్లు తేలడంతో అరెస్టు చేశారు. మరో కేసులో ఒక యువతిని తరచూ వెంబడిస్తూ పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసిన వ్యక్తిని షీ టీమ్స్ పట్టుకుంది. ఆ యువతి మొబైల్ ఫోన్‌ను హ్యాక్ చేసి బెదిరింపులు ఇచ్చినట్లు బయటపడింది. సామాజిక మాధ్యమాల ద్వారా రెండేళ్లుగా ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిని వేధిస్తున్న వ్యక్తిని కూడా షీ టీమ్స్ అరెస్టు చేసింది. యాదగిరిగుట్ట బస్టాండ్‌లో అసభ్య ప్రవర్తన చేసిన యువకుడిని అదుపులోకి తీసుకున్నారు.

**అవగాహన కార్యక్రమాలు**

గత నెల 16నుండి 31 వరకు షీటీమ్స్ మొత్తం 76 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 11,935 మందికి మహిళా హక్కులు,చట్టాలు,భద్రతా చర్యలపై అవగాహన కల్పించాయి.



**మెట్రోలో దాడులు:**

మెట్రో రైళ్లలో మహిళా డబ్బాలోకి ప్రవేశించిన ఆరుగురిని షీ టీమ్స్ పట్టుకుని, మెట్రో అధికారుల ద్వారా జరిమానాలు విధించారు. ఫిర్యాదులకు అందుబాటులో షీ టీమ్స్ మహిళలు వేధింపులకు గురైతే వెంటనే షీటీమ్స్‌ను సంప్రదించాలని లేదా రాచకొండ వాట్సాప్ నంబరు 8712662111 ద్వారా ఫిర్యాదు చేయాలని డీసీపీ ఉషారాణి సూచించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ముక్కు మూసుకోవాల్సిందే

- **కథనానికి స్పందించిన అధికారులు.**

**మక్తల్,నవంబర్ 4 (ప్రజాస్వరం):**

దుర్వాసన వెదజల్లుతున్న పందిని తొలగించిన అధికారులు వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ముక్కు మూసుకోవాల్సిందే కథనానికి స్పందించిన అధికారులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు దుర్వాసన వెదజల్లుతున్న పందిని తొలగించారు ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు పరిస్థితి కూడా ఇంతేనా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది డాక్టర్లు ఏం చేస్తున్నారూ



## వనపర్తి పాలిటెక్నిక్ వసతిగృహాల నిర్మాణానికి 13.15 కోట్లు

- **ఎమ్మెల్యే మేఘా రెడ్డి కృషితో మంజూరు పట్ల హర్షం**

**వనపర్తి,నవంబర్ 4 (ప్రజాస్వరం):**



వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో బాలుర, బాలికల వసతిగృహాల నిర్మాణానికి రూ.13.15 కోట్ల నిధులను మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి కృషి విశేషమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండ్ల దేవన్న నాయుడు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. విద్యాభివృద్ధి పట్ల ఎమ్మెల్యే మేఘా రెడ్డి చూపిస్తున్న అంకితభావం ప్రశంసనీయం అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే విద్యార్థుల సంక్షేమం కోసం కాస్మెటిక్స్ ఛార్జీలను పెంచి, వారికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. వసతిగృహాల నిర్మాణం పూర్తి అయితే విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన వసతి లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు,ఎంపీ మల్లు రవి లకు దేవన్న నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీలకు సకాలంలో న్యాయం, పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి

- **అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**వనపర్తి,నవంబర్ 4(ప్రజాస్వరం):**

ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులు, అంటరానితనం చోటు చేసుకుంటే బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా, పరిహారం అందేలా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చురుకుగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ యాదయ్య, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, డిఎస్పీ ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల చివరి వారంలో మండలాల వారీగా జరిగే ‘సివిల్ రైట్స్ దినం’లో కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల పిల్లలు విద్యకు దూరం కాకుండా నిరంతర విద్య కొనసాగించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు ఉన్నా ఎస్సీ, ఎస్టీలు ‘ప్రజావాణి’ కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా పర్యవేక్షించాలని సూచించారు. ఎవరైనా అంటరానితనం ప్రదర్శించినా,దాడులు చేసినా చట్టపరంగా కేసులు నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్,కమిటీ సభ్యులు భోజరాజు, వీరప్ప,విశ్వంబాబు, వెంకటేష్,వెంకటేష్ గౌడ్, ఖమర్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళల భద్రతకై ‘స్టే సేఫ్’ కార్యక్రమం

- **సరూర్‌నగర్ పీజీ హాస్టళ్లలో సమగ్ర తనిఖీలు**

**రాచకొండ,నవంబర్ 4 (ప్రజా స్వరం):**

రాచకొండ మహిళా భద్రతా విభాగం, షీ టీమ్స్ బృందాలు, రాచకొండ భద్రతా మండలి సమన్వయంతో పోలీసు కమిషనర్ జి. సుధీర్ బాబు ఆధ్వర్యంలో ‘స్టే సేఫ్’ కార్యక్రమం కింద సరూర్‌నగర్ పరిధిలోని పీజీ బాలికల హాస్టళ్లలో సమగ్ర తనిఖీలు చేపట్టారు. హాస్టళ్లలో ఆహార పరిశుభ్రత, శిక్షణ పొందిన కాపలాదారుల ఉనికి, అగ్నిమాపక భద్రతా నిబంధనలు, సీసీటీవీ కెమెరాల పనితీరు, ప్రథమ చికిత్స పెట్టెల లభ్యత వంటి అంశాలను బృందాలు నిశితంగా పరిశీలించాయి.మహిళలు సురక్షితంగా ఉండే వాతావరణం సృష్టించడమే లక్ష్యంగా ఈ చర్యను చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం రాచకొండ పోలీసుల మహిళా భద్రత పట్ల ఉన్న నిబద్ధతను స్పష్టంగా ప్రతిబింబిస్తోంది అని తెలిపారు.






## రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- **మూలమల్ల లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**మక్తల్,నవంబర్ 4(ప్రజాస్వరం):**

రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని, మార్కెట్ చైర్మన్ ఎండి రహమతుల్లా రైతులకు సూచించారు. వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో , మహిళా సంఘ ల ఆధ్వర్యంలో చైర్మన్ గాడి కృష్ణమూర్తి, ఏపీఎం పారిజాత తో కలిసి మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్ల డుతూ. రాష్ట్రప్రభుత్వం వరికి మద్దతు ధర గ్రేట్, ధాన్యానికి 2329 సాధారణ రకానికి 2369 రూపాయల చొప్పున ధర చెల్లిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఎండి రహమతుల్లా ఆత్మకూర్ పి ఎ సి ఎస్ చైర్మన్ గాడి కృష్ణమూర్తి, ఆత్మకూరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి రాజశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సహదేవుడు ,యూత్ అధ్యక్షులు సుధాకర్, మహిళా సంఘ అధ్యక్షురాలు సులోచనమ్మ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి లక్ష్మన్న, సైక సహదేవుడు, నరేష్, సత్యన్నా, లక్ష్మన్న గౌడ్, కురువరాజు,గజేంద్ర రెడ్డి,గ్రామ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి కార్యకర్తలు మహిళా సంఘాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# యధావిధిగా జెఎన్‌టియూ ఫార్మసీ పరీక్షలు

**హైదరాబాద్,నవంబర్4, (ప్రజాస్వరం):**

ఫీజు రియింబర్స్మెంట్ నిధుల కోసం ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు చేపట్టిన బంద్ నేపథ్యంలో హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కీలక ప్రకటన చేసింది. మంగళవారం నుంచి ప్రారంభం కావాల్సిన బీ ఫార్మసీ ఫస్టియర్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని వీసీ కే వెంకటేశ్వర్ రావు ప్రకటించారు. ఉదయం ప్రారంభం కావాల్సిన ఎగ్జామ్స్ కొనసాగుతున్నాయని తెలిపారు. తదుపరి ఎగ్జామ్స్ కూడా నిర్వహిస్తామన్నారు. రూ. 10 వేల కోట్ల ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు ఉండగా, ప్రస్తుతం రూ 5 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి.



# ఓయూ హాస్టల్‌లో కల్తీ ఆహారం

- **గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థుల ఆందోళన**

**హైదరాబాద్,నవంబర్4, (ప్రజాస్వరం):**

ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కల్తీ ఆహారం పెడుతున్నారని ఓయూ విద్యార్థులు నిరసన చేపట్టారు. దీంతో ఓయూలో పోలీసులు భారీగా మోహరించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థులు నిరసన దిగారు. ఆహారం బాగాలేదని, నాణ్యత పెంచాలని కాంట్రాక్టర్‌కు విద్యార్థులు సూచించారు. కల్తీ ఆహారం తిని అనారోగ్యానికి గురవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌కు, ఓయూ అధికారులకు వ్యతిరేకంగా విద్యార్థులు ఓయూ ప్రధాన రహదారిపై భోజనంతో కూడి పాత్రలతో నిరసనకు దిగారు. ఆహారం బాగాలేదని చెప్తే.. ఏం చేసుకుంటారో చేసుకోండి అని కాంట్రాక్టర్ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని విద్యార్థులు పేర్కొన్నారు. నాణ్యత లేని కల్తీ ఆహారాన్ని పెడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.




# మరోమారు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**హైదరాబాద్,నవంబర్4, (ప్రజాస్వరం):**

గత కొన్ని రోజులుగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. సోమవారం స్వల్పంగా పెరిగి రూ.1.23 లక్షల మార్కు దాటిన బంగారం ధర మంగళవారం మళ్లీ దిగొచ్చింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.710 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధరలో రూ.650 మేర కోత పడి రూ..1,12,250కు దిగింది. వెండి ధర ఏకంగా రూ.3 వేల మేర తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి రూ.1,51,000గా ఉంది .హైదరాబాద్, విజయవాడల్లో ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,22,460గా ఉంది. 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. రెండు నగరాల్లో వెండి రేట్ కిలోకు రూ.1,65,000 వద్ద కొనసాగుతోంది. మదపర్లు ప్రాఫిట్ బుకింగ్‌కు దిగడం, ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై నానాటికీ సన్నగిల్లుతున్న ఆశలు, మళ్లీ పుంజుకున్న డాలర్ వెరసి బంగారం ధరలను తగ్గిస్తున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.


# యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

- **కారును ఢీకొన్న ట్రక్కు.. ఆరుగురు దుర్మరణం**

**లక్నో,నవంబర్4(ప్రజాస్వరం):**

ఉత్తరప్రదేశ్‌లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బారాబంకిలోని దేవా ఫతేపూర్ రహదారిపై ట్రక్కు కారును బలంగా ఢకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ఇద్దరికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి బారాబంకి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అర్పిత్ విజయవర్గియ తెలిపిన వివరాల ప్రకారం.. ఎనిమిది మందితో వెళుతున్న కారును దేవా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ట్రక్కు బలంగా ఢకొట్టింది. దీంతో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఆరుగురు మృతి చెందారు. మెరుగైన చికిత్స కోసం ఇద్దరినీ వేరే ఆసుపత్రికి తరలించాము. కారు, ట్రక్కు రెండు వాహనాలు వ్యతిరేక దిశలో వస్తున్నాయి. అందువల్లే ఈ ప్రమాదం జరిగింది అని ఆయన అన్నారు.





# ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరోమారు వర్షం

- **అకాల వర్షంతో తడిసిపోయిన పత్తి, వరిధాన్యం**
- **హైదరాబాద్‌లో పలుచోట్ల కురిసిన వర్షం**

**వరంగల్,నవంబర్4, (ప్రజాస్వరం):**


ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో వర్షాలు దంచికొట్టాయి. మంగళవారం ఉదయం నుంచి కుండపోత వానలు కురిశాయి. వరంగల్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర రహదారులు చెరువులను తలపించాయి. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షానికి ఎనుమాముల మార్కెట్‌లో పత్తి, మొక్కజొన్న తడిసిపోయింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏర్పడ్డ 'మొంథా' తుపాను ముంపు నుంచి ఇంకా వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలు పూర్తిగా తేరుకోలేదు. మరోసారి వర్షాలు కురవడంతో లోతట్టుప్రాంత ప్రజల్లో ముంపు భయం నెలకొంది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల్, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భోంగీర్ వంటి పశ్చిమ, మధ్య, దక్షిణ తెలంగాణలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడుతాయని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్, సంబంధిత అధికారులతో కలిసి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 11వ డివిజన్ పోతన నగర్‌లో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. నాళాల భౌతిక స్థితి పరిశీలించి, వరద నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాల సూచించారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. పలుచోట్ల జల్లులు కురిసాయి. రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లిడించింది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్, నల్లగొండతోపాటు పలు జిల్లాల్లో భారీ వాన కురుస్తున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉదయం భారీ వర్షం పడింది. సుమారు అరగంటపాటు ఈదురు గాలులతో కూడిన వాన కుండపోతగా కురిసింది. దీంతో రహదారులు జలమయమయ్యాయి. ఇక నల్లగొండ జిల్లాలో భారీ వర్షం కురుస్తున్నది. అరేబియా సముద్రం నుంచి తెలంగాణ వైపు తేమ గాలులు వీస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం నుంచి పొడి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

# ఆందోళన కలిగిస్తున్న వరుస ప్రమాదాలు

- **పలు కుటుంబాల్లో తీరని విషాదాలు**

**హైదరాబాద్,నవంబర్4, (ప్రజాస్వరం):**

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు కేరాఫ్‌గా మారుతున్నాయి. గత వారం కర్నూలు జిల్లాలో వేమురి కావేరి బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనమైన విషయం తెలిసిందే. తాజాగా మంగళవారం తెల్లవారుజామున మూడు ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు గురయ్యాయి. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం వద్ద అద్దంకి`నార్కట్‌పల్లి హైవేపై వేగంగా వచ్చిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు అదుపుతప్పి ముందువెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ రోడ్డుపై బోల్తా పడిరది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాల య్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా చెన్నే కొత్తపల్లి మండలం దామరాజు పల్లి దగ్గర జబ్బార్ ట్రావెల్స్ బస్సు ఓ ట్రక్కును ఢీ కొట్టింది. ఈ ఘటనలో బెంగుళూరుకు చెందిన ఓ మహిళ మరణించగా మరో 8 మంది గాయపడ్డారు. ఈ బస్సు బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తోంది. మృతురాలు బెంగళూరుకు చెందిన వారిగా గుర్తించారు. మరోవైపు..ఏలూరు జిల్లా లింగపాలెం మండలం జూబ్లీనగర్‌లో భారతి ట్రావెల్స్‌కి చెందిన బస్సు బోల్తా పడిరది. ఈ ప్రమాదం లో ఒకరు మృతి చెందారు. పది మందికి గాయాలయ్యాయి. ఆయా ఘటనలపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే సోమవారం తెల్లవారు జామున చేవెళ్లలో జరిగిన ప్రమాదంలో 19మంది దుర్మరణం చెందారు. చేవెళ్లలో తెల్లవారక ముందే బస్సెక్కిన 19 మంది ప్ర యాణికుల బతుకులు తెల్లారేలోగా కానరానిలోకాలకు మరలిపోయాయి. గమ్యస్థానాలకు చేరుకోక ముందే తమ వారికి దూరమయ్యా రు. క్షేమంగా వెళ్లొచ్చని ఆర్టీసీ బస్సు ఎక్కిన వారికి కంకర టిప్పర్ రూపంలో మృత్యుశకటం ఎదురొచ్చి ప్రాణాలనే బలి తీసుకున్నది. నిద్రలో ఉన్న వారు కొందరు శాశ్వత నిద్రలోకి జారిపోయారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు సమీపంలో ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురై 19 మంది సజీవ దహన మైన ఘటనను మరువకముందే రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ గేట్ వద్ద సోమవారం తెల్లవారుజామున మరో ఘోర రోడ్డు ప్రమా దం జరిగింది. ఈ దుర్ఘటనలో టిప్పర్, బస్సు డ్రైవర్లు ఇద్దరు సహా 19 మంది దుర్మరణం పాలయ్యారు. తాండూరు నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును అతివేగంగా వచ్చిన కంకర టిప్పర్ బలంగా ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. హైదరాబాద్` బీజాపూర్ హైవేపై చేవెళ్ల నుంచి వికారాబాద్‌కు కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ (టీజీ 06టీ3879) వాహనం ఎదురుగా అతి వేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీకొట్టి, దానిపై పూర్తిగా ఒరిగిపోయింది. దానిలో ఉన్న కంకరమొత్తం బస్సులోకి జా రింది. దీంతో ఆర్టీసీ బస్సు కుడివైపున 8 వరుసల సీట్లు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. ఆ సీట్లలో కూర్చున్న కొందరు ప్రయాణికులు బలమైన గాయాలతో మరణించగా, మరికొందరు కంకరలో కూరుకుపోయి ఊపిరాడక విలవిల్లాడుతూ చనిపోయారు.



# ట్రాకట్ర్‌ను ఢీకొన్న ట్రావెల్ బస్సు

- **రోడ్డుకు అడ్డంగా పడ్డ ట్రాక్టర్..నలుగురికి గాయాలు**

**నల్లగొండ,నవంబర్4(ప్రజాస్వరం):**

చేవెళ్లలో ఘోర బస్సు ప్రమాద ఘటన మరవక ముందే మరో యాక్సిడెంట్ జరిగింది. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం వద్ద అద్దంకి`నార్కట్‌పల్లి హైవేపై వేగంగా వచ్చిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు అదుపుతప్పి ముందువెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ రోడ్డుపై బోల్తా పడిరది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న నలుగురు కూలీలు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ట్రావెల్స్ బస్సు ఆంధ్రప్రదేశ్ లోని కావలి నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 45 మంది ప్రయాణికులు ఉన్నారని చెప్పారు. ఎవరికీ ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బహరేన్ లో మృతి చెందిన ఐదేళ్లకు గల్ఫ్ కార్మికుడి అంత్యక్రియలకు సన్నాహాలు

- **బహరేన్‌లో అంత్యక్రియలకు సమ్మతిస్తూ మృతిడి భార్య అఫిడవిట్ దాఖలు**
- **సీఎం ప్రవాసీ ప్రజావాణి ని సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**

**హైదరాబాద్,నవంబర్4, (ప్రజాస్వరం):**

ఐదేళ్ల క్రితం బహరేన్‌లో మృతి చెందిన జగిత్యాల జిల్లా మెటుపల్లి కి చెందిన శ్రీపాద నరేష్ మృతదేహం అతిశీతల శవాగారంలో మగ్గుతోంది. శవాన్ని భారత్ కు రవాణా చేయడం సాధ్యం కాదని ఇండియన్ ఎంబసీ స్పష్టం చేయడంతో బహరేన్‌లోనే అంత్యక్రియలు నిర్వహించేందుకు సమ్మతిస్తూ, మృతుని భార్య శ్రీపాదలత (మునికోట నాగమణి) నిరభ్యంతర పత్రంపై సంతకం చేశారు. తదుపరి చర్యలకు కోసం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట సంజయ్, మంగళవారం ప్రజా భవన్ లో నిర్వహించిన సీఎం ప్రవాసీ ప్రజావాణిని సందర్శించి మృతుడి సోదరుడు ఆనంద్ తో కలిసి నోటరీ అఫిడవిట్ (నిరభ్యంతర పత్రం) ను సీఎం ప్రజావాణి ఇంచార్జి డా. జి. చిన్నారెడ్డికి, తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డికి అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం, బహరేన్ లోని ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేసి అక్కడే అంత్యక్రియలు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. మృతుడి సోదరుడు ధర్మపురి ఆనంద్ బహరేన్ వెళ్ళి అంత్యక్రియలకు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్లు నంగి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, సామాజిక సేవకులు మొరపు తేజ, ఆకుల ప్రవీణ్, బొజ్జ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, బహరేన్ లోని సామాజిక కార్యకర్తలు డి.వి. శివకుమార్, కోటగిరి నవీన్ కుమార్, నోముల మురళి భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999